

**కాళ్లకు గొలుసులు, చేతులకు సంకెళ్లు**

డిపోర్టీలపై మారని అమెరికా తీరు

112 మంది వలసదారులతో భారత్‌కు మూడో విమానం › II

# నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

సోమవారం MONDAY 17.2.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 253 ‖ వెల (Price) రూ.6.50 | పంచమి

సోమవారం, సూర్యోదయం: 6-42, సూర్యాస్తమయం: 6-18. శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర ఋతువు మాఘ మాసం కృష్ణ పక్షం తిథి: పంచమి తెల్లవారుజామున 4-53 వరకు. నక్షత్రం: చిత్త పూర్తి. వర్జ్యం: ఉదయం 1-32 నుంచి పగలు 3-20 వరకు. రాహుకాలం: ఉదయం 8-09 నుంచి ఉదయం 9-36 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-53 నుంచి పగలు 1-39 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-12 నుంచి పగలు 3-58 వరకు. అమృతకాలం: రాత్రి 12-22 నుంచి రాత్రి 2-10 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline









**సంబురాల సమయమిది**

తెలంగాణ సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బర్త్‌డే వేడుకలు ప్రారంభమయ్యాయి. 71వ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించేందుకు అభిమానులు, తెలంగాణవాదులు, పార్టీశ్రేణులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. ఆదివారం రాత్రి తెలంగాణ భవన్‌లో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకొంటున్న బీఆర్‌టీయూ, బీఆర్‌ఎస్ కార్మిక విభాగం నాయకులు



**అధినేత కోసం ఆకుపచ్చని సంకల్పం**

కేసీఆర్ జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న వృక్షార్చనలో భాగంగా ఆదివారం హైదరాబాద్ వెంగళరావు పార్కులో మొక్కలు నాటిన 40 మంది కార్పొరేషన్ మాజీ చైర్మన్లు. ఈ కార్యక్రమాన్ని మాజీ ఎంపీ, గ్రీన్‌ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకుడు సంతోష్‌కుమార్ ప్రారంభించారు.

# ఏపీ జల దోపిడీ!

## 25 రోజులుగా రోజుకు 2 టీఎంసీలు తరలింపు.. రాష్ట్ర ప్రభుత్వం చోద్యం

## ఇప్పటికే 646 టీఎంసీలు మళ్లింపు.. వేసవికి ముందే ప్రాజెక్టులు ఖాళీ



- నిర్ధారిత నీటి కోటా 512 టీఎంసీలు
- దాన్ని మించి జలాలు తరలిస్తున్న ఏపీ
- మీనమేషాలు లెక్కిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం
- వారించని కృష్ణా మేనేజ్‌మెంట్ బోర్డు
- త్రిసభ్య కమిటీ సమావేశం ఊసే లేదు
- అడుగంటుతున్న నాగార్జునసాగర్
- యాసంగికి కష్టమేనంటున్న నిపుణులు

**ఇండెంట్లు లేవు.. ఇదేమని అడిగేవారు లేరు.. అడ్డుకునే వారేలేరు.. కృష్ణాబోర్డుకు చెప్పినా పట్టించు కోదు. ఏపీ సర్కార్ మాత్రం యథేచ్ఛగా అందినకాడికి, వాటాకు మించి కృష్ణా జలాలను తరలించుకుపోతూనే ఉన్నది. ఉమ్మడి ప్రాజెక్టుల నుంచి 646 టీఎంసీల నీటిని ఏపీ మళ్లించుకుపోయింది.**

హైదరాబాద్, ఫిబ్రవరి16 (నమస్తే తెలంగాణ): ఉమ్మడి ప్రాజెక్టుల నుంచి జలాలను ఏపీ మళ్లించుకుపోతున్న ఫలితంగా శ్రీశైలం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లలో నీటినిల్వలు అడుగంటుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే మండు వేసవికి ముందే ప్రాజెక్టులు ఖాళీ అయ్యి, తెలంగాణకు తీరని నష్టం వాటిల్లనున్నది. కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సైతం ఏపీని నిలువరించకుండా మీనమేషాలు లెక్కిస్తున్నది. ఈ ఏడాది ఇప్పటివరకు త్రిసభ్య కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయనేలేదు. ఇంతటి విపత్కర పరిస్థితి నెలకొన్నా తెలంగాణ సర్కార్ మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నది. సామర్థ్యం మేరకు సైతం నీటిని వినియోగించకుండా చేష్టలుడిగి చూస్తున్నది. బోర్డును నిలదీయకుండా, ఏపీని నిలువరించకుండా

› 6వ పేజీలో

### ఏపీ ఇష్టారాజ్యం.. కాంగ్రెస్ చోద్యం

- యథేచ్ఛగా కృష్ణా జలాలు తరలుతున్నా కన్నెత్తి చూడని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం › 6
- సాగర్ కుడికాలువ ద్వారా 646 టీఎంసీలను అక్రమంగా మళ్లిస్తున్నా చలనం లేదు
- నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఏర్పడ్డ తెలంగాణను హస్తం పార్టీ ముంచుతున్నది
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్

### సర్కారు కండ్లు తెరవాలి

- ఏపీ జలదోపిడీని అడ్డుకోవాలె
- సాగర్ కుడి కాలువ నుంచి రోజూ 10 వేల క్యూసెక్కుల తరలింపు
- ప్రభుత్వం మౌనంతో తెలంగాణ రైతులకు అన్యాయం: హరీశ్ › 6



# ఐఏఎస్‌లకు ఏసీ జబ్బు!

- ఏసీ రూముల్లోంచి బయటకొస్తలేరు
- ట్రైనింగ్ నుంచే ఐపీఎస్‌ల సెటిల్‌మెంట్లు
- చెడు అంశాలే వాళ్లకు రోల్‌మాడల్
- మేం ఒక్క తప్పు చేయాలని చెప్తే.. వాళ్లు మూడు చేద్దామని అంటున్నరు
- రిటైర్డ్ ఐఏఎస్ పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్, ఫిబ్రవరి 16(నమస్తే తెలంగాణ): ఐఏఎస్, ఐపీఎస్ అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. చెడు అంశాలనే వాళ్లు రోల్‌మాడల్‌గా తీసుకుంటున్నారని, ట్రైనింగ్‌లోనే సెటిల్‌మెంట్స్ చేస్తున్నారని విమర్శించారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి గోపాలకృష్ణ రచించిన 'లైఫ్ ఆఫ్ కర్మయోగి-మెమొరీ ఆఫ్ ఏ సివిల్ సర్వెంట్' పుస్తకాన్ని ఆదివారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా

› 6వ పేజీలో

# మిగులు రాష్ట్రంగా అప్పజెప్పినం



- బీఆర్‌ఎస్ పాలన తర్వాత కూడా మిగులు బడ్జెటే
- అప్పులతో రాష్ట్ర ప్రజల దశాబ్దాల కష్టాలు తీర్చినం
- రాష్ట్ర దశ-దిశ మార్చి తరగని ఆస్తుల్ని సృష్టించినం
- 125 లక్షల కోట్ల అప్పుతో కేంద్రం చేసిందేంది?
- అత్యధిక అప్పులు మీరే చేసి, మాపై అభాండాలా?
- కార్పొరేట్ శక్తుల రుణాల మాఫీకే మీ తాపత్రయం
- బడ్జెట్‌లో నిధులివ్వని బీజేపీని ప్రజలు క్షమించరు
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలకు కేటీఆర్ బహిరంగ లేఖ
- వివరాలతో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్వజం

**మా పదేండ్ల పాలనలో కేంద్ర ప్రభుత్వ ఖజానా నింపే స్థాయికి తెలంగాణను తీర్చిదిద్దినందుకు రాష్ట్రానికి మీరిచ్చే బహుమానం ఈ అవమానాలేనా? 2014 నుంచి 2024 వరకు పదేండ్లలోనే రూ.125 లక్షల కోట్ల అప్పు చేసిన బీజేపీ ప్రభుత్వానికి అసలు అప్పులపై మాట్లాడే నైతిక హక్కేలేదు.** - కేంద్రమంత్రికి రాసిన లేఖలో కేటీఆర్ › 2

### బయ్యారం ఉక్కుపై 'తుప్పు' మాటలు

- ఖనిజం నాణ్యత లేదన్న కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై విమర్శలు
- విభజన హామీల్లో పరిశ్రమను పొందుపర్చింది కేంద్రమే!
- గనులే లేని విశాఖలో ప్లాంట్ పెట్టలేదా?: తెలంగాణవాదులు

› 8

**ఇక మాటలతోనూ గూగుల్ పే చేయొచ్చు!**

ఏఐ సాయంతో సాకారం › II









# పంటల బీమా.. లేదేం ధీమా!

- గత వానకాలమే అమలు చేస్తామన్న ప్రభుత్వం
- ఎన్నికల్లో ఇచ్చిన హామీకి ఏడాదైనా అతీగతీ లేదు
- ఈ సీజన్‌లోనూ కష్టమే అంటున్న వ్యవసాయ శాఖ
- పైసల్లేకనే పథకం పక్కకు?
- పంటలు ఎండిపోయి నష్టపోతున్న రైతాంగం



హైదరాబాద్, ఫిబ్రవరి 16(నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో పంటలబీమా పథకం అమలయ్యే పరిస్థితి కనిపించడం లేదు. గత వానకాలం నుంచే అమలు చేస్తామంటూ ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటికీ ఆచరణలో పెట్టలేదు. ఈ సీజన్‌లో కూడా పంటలబీమా కష్టమేనని చర్చ వ్యవసాయ శాఖలో జోరుగా జరుగుతున్నది. ఎప్పుడు అమలు చేస్తారనే అంశంపై కూడా స్పష్టత లేకపోవడం గమనార్హం. అసలు ఈ విషయాన్ని ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టినట్టు తెలిసింది. ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని పంటలకు పంటలబీమా అమలుచేస్తామని, నష్టపోయిన ప్రతి ఎకరాకు పరిహారం అందిస్తామని కాంగ్రెస్ నేతలు హామీ ఇచ్చారు. పార్టీ మ్యానిఫెస్టోలోనూ పొందుపరిచారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు సీజన్లు పూర్తయి నాలుగో సీజన్ వస్తున్నా పంటలబీమా అమలుకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

**ప్రకటనలే తప్ప పని లేదు**

పంటలబీమా అమలుపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు ప్రకటనలు జారీచేశారు. వానకాలం సీజన్ నుంచి అని ఒకసారి, యాసంగి నుంచి అని మరోసారి చెప్తూ వచ్చారు. ఇందుకు సంబంధించి అన్ని చర్యలు

› 2వ పేజీలో



ఢిల్లీలో తొక్కిసలాట ఘటనకుముందు రైల్వే ప్లాట్‌ఫాంపై జనసమ్మర్దం

# నిర్లక్ష్యం ఖరీదు?

**18కి చేరిన తొక్కిసలాట మృతులు** › II

- ఢిల్లీ తొక్కిసలాట ఘటనలో రైల్వే శాఖ తీరుపై విమర్శలు
- లెక్కకు మించి టికెట్ల విక్రయం, అనౌన్స్‌మెంట్‌తో గందరగోళం
- ప్లాట్‌ఫాం కిక్కిరిసినా నిర్వహణలో భద్రతా సిబ్బంది వైఫల్యం
- రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజీనామాకు విపక్షాల డిమాండ్

## అరచేతిలో 'ప్రాఫిట్'.. 850 కోట్లు హాంఫట్!

- 6,979మంది డిపాజిటర్లకు టోపీ
- ఇద్దరి అరెస్ట్, పరారీలో ఉన్న ప్రధాన నిందితులు

హైదరాబాద్ సిటీబ్యూరో, ఫిబ్రవరి 16 (నమస్తే తెలంగాణ): తమ కంపెనీలో డిపాజిట్లు పెడితే తక్కువ కాలంలోనే ఎక్కువ లాభాలు ఇస్తామంటూ నమ్మించి, నిండా ముంచిన ఓ ముఠా గుట్టురట్టయింది. 6979 మంది డిపాజిటర్ల నుంచి రూ.850 కోట్లు కుచ్చుటోపీ పెట్టిన ఘరానా ముఠాకు చెందిన ఇద్దరిని సైబరాబాద్ ఈవోడబ్ల్యూ పోలీసులు అరెస్టు చేశారు. ఈవోడబ్ల్యూ డీసీపీ కే ప్రసాద్ కథనం ప్రకారం అమర్‌దీప్ కుమార్ 2021లో ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఓ సంస్థను స్థాపించాడు. ఓ ముఠాను ఏర్పాటు

› 7వ పేజీలో

## మాజీ సర్పంచ్ ఆత్మహత్యాయత్నం › 6



- బిల్లులు రాక అప్పులబాధతో మనస్తాపం
- పురుగులమందు తాగిన దళిత ప్రజాప్రతినిధి
- దవాఖానలో చికిత్స.. వికారాబాద్‌లో ఘటన
- ప్రాణగండంగా సర్కార్ వైఖరి: సర్పంచుల సంఘం

## భారత ఎన్నికల్లో అమెరికా జోక్యం!



- దేశంలో ఓటింగ్ పెంచేందుకు 21 మిలియన్ డాలర్ల అమెరికా నిధులు
- వాటిని నిలిపివేస్తున్నట్టు డోజ్ ప్రకటన
- దేశ ఎన్నికల ప్రక్రియలో బయటి శక్తులు జోక్యం చేసుకోవడమేనన్న బీజేపీ › II